WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguj yothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలుబడుతున్న తెలుగు దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గాల వారిగా ఆర్సి ఇన్చార్జీలు మండలాల వారీగా విలేకరులు కావలెను అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి...?


97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 31 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | గురువారం 11 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## ప్రైవేటు స్కూళ్ల అడ్డగోలు దోపిడీకి

# అడ్డుకట్ట ఎలా?




- ఎనిమిదో తరగతికే లక్ష ఫీజు!
- నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, సామగ్రి దందా
- 8 నుంచి పదో తరగతికి రూ.లక్ష పైనే ఫీజు
- ఎల్కేజీ పుస్తకాల సెట్‌కు రూ.3 వేలు వసూలు

**హైదరాబాద్**

పిల్లలకు ఉత్తమ విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆశయాన్ని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అవకాశంగా మలుచుకుంటున్నాయి. ప్రతి ఏడాది ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ మధ్యతరగతి, పేద వర్గాలపై అధిక భారాన్ని మోపుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో చాలా వాటిలో సీబీఎస్?ఈ, ఒలంపియాడ్?, ఐఐటీ ఫౌండేషన్?, టెక్నో, ఐఐటీ ఫౌండేషన్? పేరిట ప్రచారంతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. నర్సరీ, ఎల్?కేజీ, యూకేజీల్లోనే రూ.50 వేలలోపు వసూలు చేస్తున్నారు. ఇక కొత్త అడ్మిషన్? అయితే అదనంగా రూ.2 వేల వరకు చెల్లించాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. జగిత్యాలకు చెందిన లక్ష్మీనారాయణది దిగువ మధ్యతరగతి కుటుంబం. స్థానికంగా ఓ వస్త్ర దుకాణంలో గుమాస్తాగా పని చేస్తున్నారు. తన కుమార్తె నాలుగో తరగతి, కుమారుడు 8వ తరగతి చదువుతున్నారు. అక్కడే ఓ ప్రైవేట్ పాఠశాలలో చేర్పించడానికి వెళ్లగా నాలుగో తరగతికి - మిగతా3లో



## భూగర్భ జలాలను పెంచేందుకు ఇస్రో ప్రాజెక్ట్

- రోడ్లపై నీళ్లు నిలవకుండా ప్లాన్?!
- భూగర్భ జలమట్టాల క్షీణతపై పెరుగుతున్న ఆందోళన
- గత ఐదేళ్లలో జిల్లాలో భూగర్భ జలమట్టం సగటున 1.5 నుంచి 2 మీటర్ల వరకు పడిపోయినట్లు అధ్యయనాలు
- రూ.50 లక్షల వ్యయంతో రీఛార్జ్ పిట్‌ల నిర్మాణం

## నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు

- ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదన్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్
- ఉత్తరాది, దక్షిణాది అనే భావనలు పెరిగితే దేశానికి ప్రమాదకరమని వెల్లడి
- ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన పవన్





## కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్

- రాష్ట్ర రైతాంగానికి సాగు తాగునీరు అందించడానికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో 30 శాతం పనులు పూర్తి చేశాం
- కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వానికి పేరు రావద్దని.. కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు తెరపైకి తీసుకువచ్చారు.
- కాంగ్రెస్ పాలనలో నిర్మించిన అన్ని ప్రాజెక్టులు గట్టిగా నిలబడ్డాయి
- బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం వాళ్ల హయాంలోనే కూలిపోయింది
- రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

## ప్రధాని మోదీకి కేంద్ర కేబినెట్

# స్టాండింగ్ ఒవేషన్



- దేశాన్ని ఎక్కువ రోజులు పాలించిన నేతకు అభినందనలు
- ప్రధాని మోదీని అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం
- అధిక కాలం పనిచేసిన ప్రధానిగా నిలిచినందుకు అభినందనలు
- ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అత్యంత పెద్ద పరీక్ష
- వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠ అనేవి ప్రజల నమ్మకాన్ని సంపాదించడానికి అవసరమైన సద్గుణాలు

## కాంగ్రెస్‌లో తృణమూల్ కాంగ్రెస్ విలీనంపై చర్చలు!?



- కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనంపై వస్తున్న వార్తలు అర్థరహితం
- ఊహాగానాలకు బ్రేక్ వేసిన తృణమూల్ కాంగ్రెస్

## భగ్గుమంటున్న పీఓకే, ప్రగతి పథంలో కశ్మీర్

- నియంత్రణ రేఖ వద్ద భిన్నమైన పరిస్థితులు
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఆందోళనలు, హింసాత్మక అల్లర్లు
- ప్రగతి పథంలో భారత్‌లోని జమ్ముకశ్మీర్






## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

- గురువారం పుణెలో శాంతియుత నిరసనలు
- అనంతరం లఖ్‌నవూ, అమృత్‌సర్, జైపుర్, బెంగళూరు నగరాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు
- జూన్ 20న దేశ రాజధానిలో మరోసారి ఆందోళన చేస్తాం
- కాక్రోచ్ జనతా పార్టీ వెల్లడి

# ఇదే 'ఫ్యూచర్'

- గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లతో విరాజిల్లబోతోంది
- టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది
- ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం ప్రారంకోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లతో విరాజిల్లబోతోంది
- టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది
- ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి




**రంగారెడ్డి**

'భారత్ ఫ్యూచర్ సిటీ ప్రపంచానికి ఓ దిక్సూచిగా మారబోతోంది. గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లు, ఏఐ, ఫార్చ్యూన్-- 500 కంపెనీలతో విరాజిల్లబోతోంది. టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి వేదికగా నిలవబోతోంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో పోటీ పడేలా ఎనిమిదేళ్లలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసుకోవాలని, ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. బుధవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వేదికగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి - మిగతా3లో



## నకిలీ నంబర్ ప్లేట్ వాడితే జైలుకే

- చలాన్‌ల నుంచి తప్పించుకునే ఉద్దేశంతో నకిలీ నంబర్ ప్లేట్ వాడకం
- సంగారెడ్డిలో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
- నెంబర్ ప్లేట్లు మార్చితే జైలుకు వెళ్తారని హెచ్చరిక
- సంగారెడ్డిలో నకిలీ నంబర్ ప్లేట్ గుర్తింపు



## ఇంజినీరింగ్ డ్రాపౌట్- రూ. 4.63 కోట్ల విలువైన ఆస్తులు

- ఎమ్మెల్సీ స్థానానికి నీతిశ్ కుమారుడు నిశాంత్ నామినేషన్
- బిహార్‌లో శాసనమండలి ఎన్నికల నగారా
- పది స్థానాలకు జూన్ 18న పోలింగ్
- ఎన్‌డీఏ తరఫున 9 మంది, ఆర్‌జేడీ తరఫున ఒకరు నామినేషన్ దాఖలు

# దళిత క్రైస్తవుల హక్కుల కోసం ఢిల్లీ దాకా వెళ్ళిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

## దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన ఎస్సీ హోదా సాధించడమే లక్ష్యం.

## దళితులు మతం మారిన వివక్ష మారలేదు.

## కమిషన్ ముందు ఆర్ ఎస్ పి నిలదీసిన నిప్పులాంటి నిజాలు.

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 10 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** దళిత క్రైస్తవుల హక్కుల కోసం ఢిల్లీ దాకా వెళ్ళిన మన , డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. అధికారంలో ఉన్న లేకపోయినా మన దళిత క్రైస్తవుల కోసం గుండె నిండుగా గలమెత్తి నా ఒక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని మళ్లీ నిరూపితమైంది. దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన ఎస్సి హోదా సాధించడమే లక్ష్యంగా ఆయన స్వయంగా ఢిల్లీకి వెళ్లి జస్టిస్ కేజీ బాలకృష్ణ జాతీయ కమిషన్ను కలిసి మన గోడును గట్టిగా వినిపించారు. గుండెలు పిండేసే నిజాలతో కూడిన పవర్ఫుల్ వినతి పత్రాన్ని సమర్పించారు. కమిషన్ ముందు ఆర్ఎస్పి నిలదీసిన నిప్పులాంటి నిజాలు ఇవే. మతం మారిన వివక్ష మారలేదు. మతం మారినంత మాత్రాన దళితుల మీద ఉన్న అంటరానితనం, సామాజిక వివక్ష, పేదరికం ఎలా మాయమవుతాయి. అనే కమిషన్ ముందు ఆర్ఎస్పి సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగ హక్కుల హరణ. 1950లో వచ్చిన అన్యాయమైన రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రెసిడెంట్ ఆర్డర్ ,పేరుతో కేవలం క్రైస్తవ మతాన్ని స్వీకరించినందుకే, మమ్మల్ని ఎస్సీ జాబితా నుండి తీసివేయడం ఎంతవరకు న్యాయం. ఇది ముమ్మాటికి రాజ్యాంగ ఉల్లంఘన అని ఆయన గట్టిగా వాదించారు. బిడ్డల భవిష్యత్తుకు జరుగుతున్న ద్రోహం. ఎస్సీ హోదా లేకపోవడం వల్ల మన పిల్లలు ఉన్నత చదువుల్లో ఉద్యోగ అవకాశాల్లో రాజకీయ ప్రాతినిధ్యంలో తీవ్రంగా నష్టపోతారు అన్నారు. పేరుకే ఉన్న బీసీ. కేటగిరి వల్ల మనకు ఒరిగేది ఏమీ లేదు. మన హక్కులను తిరిగి సాధించేందుకు సాధించేవరకు విశ్రమించేది లేదు. అని ఆర్ఎస్పి శపథం చేశారు. కాంగ్రెస్ ,బిజెపిల, చెవిటి మౌనం దళిత క్రైస్తవులకు నమ్మకద్రోహం. ఇక్కడ మనం నిలదీయాల్సింది ఒకటే మన ఓట్లతో గెలిచి పార్లమెంట్లో కూర్చున్న కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు ఇంత పెద్ద అన్యాయం జరుగుతుంటే కళ్ళు మూసుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు. వీళ్ళకి మనం కేవలం ఓటు బ్యాంకు మాత్రమేనా. ఎన్ని కల అప్పుడు వచ్చి ఓట్లు అడగడం తప్ప మన బిడ్డల జీవితాలు నాశనం అవు తుంటే ఈ పార్టీలకు కనీ సం నోరు మెదిపే ధైర్యం లేదు. మన బాధ లను తన బాధగా మా ర్చుకొని ఏ స్వార్థం లేకుం డా ఢిల్లీ వీధుల్లో మన పక్షాన నిలబడ్డ ఏకైక సూ ర్యుడు ఆర్ ఎస్ పి ప్రవీణ్. ఎస్సీ హోదా దక్కేవరకు పార్ల మెంట్ గడపలు కదలే వరకు విధుల్లోనూ చట్టసభల్లోనూ మీ తరపున కొట్లా డుతాను అని ఆర్ఎస్పి భరోసా ఇచ్చారు. అన్నలారా ,అక్కలారా ఇది మన ఆత్మగౌరవ సమస్య. మన కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం అహోరాత్రులు శ్రమిస్తున్న ఆర్ఎస్పి కి మన అండగా నిలవాలి. దయచేసి దీన్ని చదివి వదిలేయకుండా, వెంటనే ఈ మేనేజ్ మెసేజ్ ను మీ చర్చి వాట్సాప్ గ్రూపులో, కాలనీ గ్రూపులో, తెలిసిన వాళ్లందరికీ షేర్ చేయండి. మనల్ని వాడుకొని వదిలేసిన పార్టీలకు మన దళిత క్రైస్తవులు సత్తా ఏంటో చూపిద్దాం. దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన ఎస్సీ హోదా సాధించేవరకు ఉద్యయుద్ధం అని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.







# వెంకమ్మగూడను ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నాం





: సర్పంచ్ గొర్లపల్లి అశోక్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామాన్ని సమస్యలు లేని ఆదర్శ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్యం, మురుగునీటి కాలువల నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల మరమ్మతులు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరిస్తూ వెంకమ్మగూడను మండలంలోనే ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను అధికారులు నమోదు చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని నిర్ణయించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉప సర్పంచ్ వడ్డే యాదగిరి, వార్డు సభ్యులు గుండాల శ్రీనివాస్, మొగిలిగిద్ద మీనా అశోక్, తిగ్గాపూర్ సునీత, రాజు గొర్లపల్లి, సప్ప విజయ్, ఎర్రమోల జగన్, గుండాల మనీలారవి, చిర్ర నరసింహులు, గ్రామ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టీ.జీ. ఎస్పీ.డీ.సీ.ఎల్

సి.ఎం.డిని కలిసిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి,జూన్ 10:** తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక సభ్యులు 10-6-2026 న టీ.జీ.ఎస్పీ.డీ.సీ.ఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి పటేల్ ని కలిసి బిల్డర్స్ విద్యుత్ సంస్థ కొత్తగా తీసుకొచ్చిన సంస్కరణ ల వల్ల బిల్డర్స్ ఎదుర్కొంటున్న పలు రకాల ఇబ్బందులను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు . ముఖ్యంగా కొత్తగా చేసిన సంస్కరణ వల్ల బిల్డర్లు బిల్డింగ్ కంప్లీట్ అయిన తర్వాత కూడా ట్రాన్స్ఫార్మర్లు, మీటర్లు పొందడంలో స్టోర్స్ లో ఎదుర్కొంటున్న సమస్యలను అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను మరియు బిల్డింగ్ పూర్తయిన తర్వాత కమర్షియల్ మీటర్స్ ని డొమెస్టిక్ కింద మార్చడంలో ఎదురవుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఇదివరకు లాగా బిల్డర్స్ డిపార్ట్మెంట్ కి 10% ఎస్టిమేటెడ్ వేల్యూ చెల్లిస్తూ ప్రైవేటుగా ట్రాన్స్ఫార్మర్స్, పోల్స్ అండ్ కండక్టర్స్ టైం ప్రకారం ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. అదేవిధంగా 25 కేవీఏ 60 కేవీఏ 90 కేవీఏ అండ్ 125 కేవీఏ లను పబ్లిక్ ట్రాన్స్ఫార్మర్ ద్వారా కాకుండా డి టి ఆర్ ద్వారానే అనుమతించాలని కోరారు. అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ద్వారా కాకుండా ఓవర్ హెడ్ లైన్స్ ద్వారా డి టి ఆర్స్ ని అనుమతించాలని కోరారు. తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సభ్యులు తెలియపరిచిన విషయాల పై కూలంకషంగా చర్చించిన సీఎం డి జితేష్ వి పటేల్ త్వరలోనే బిల్డర్స్ ఎదుర్కొం



టున్న సమస్య లకు పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు.ప్రభాకర్ రావు కార్యనిర్వాహక సభ్యులు జక్కా వెంకటరెడ్డి, జె. విద్యాసాగర్, బి.గోపాల్, కే.రాజారెడ్డి, , పి.బి.ఎస్.విశ్వనాథం, వి. శ్రీనివాసరావు, ఆకుల సత్యనారాయణ,మధు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన టి జి ఐ ఐ సి ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్.

ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన టీజీఐ ఐ సీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, హాజరైన ఎండి శశాంక.






**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 10 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్** హైదరాబాద్ ముఖ్యఅతిథిగా హాజరైన స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, హాజరైన ఎండి శశాంక. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ టీజీఐ ఐసీ ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు స్పోర్ట్స్ మీట్ 2026 హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు టిజి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సం దర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని చెప్పారు. క్రీడల ప్రధాన ఉద్దేశం కేవలం గెలవడం మాత్రమే కాదని, అందరూ కలిసికట్టుగా పాల్గొనడమే అసలైన విజయమని ఆమె పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత పెంచడానికి, స్నేహభావం చేతడానికి ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందడానికి, ఈ పోటీలు తోడ్పడతాయని వివరించారు. క్రీడాకారులందరూ జట్టు స్ఫూర్తితో ఆడాలని కోరారు. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా సమస్త కు చెందిన పురుష, మహిళ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల పాటు సాగే మీటిలో అథ్లెటిక్స్ ,క్రికెట్ బ్యాట్మెంటన్, వాలీబాల్ ,మరియు లెమన్ స్పూన్, స్విమ్మింగ్ ,వంటి పలు రకాల పోటీలలో పాటు చెస్ క్యారమ్స్, వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి ఉన్నతా ధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 23వ వార్డులో పాల్గొన్న చైర్మన్ కూన వనిత సంతోష్ ..





**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 10 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణ మున్సిపాలిటీ 23వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు సభ దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ తెలియజేశారు. ప్రజల వద్దకే అధికారులు రావడం ప్రజా పాలనలో భాగమని అన్నారు. సంగారెడ్డి మున్సిపా లిటీలో సమస్యల పరి ష్కారానికి ముందు ఉంటామని చైర్మన్ తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో అడిష నల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు, గద్దె సంతోష్, శ్రీకాంత్ ,బంటి, వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు యశోద పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణం రాజంపేట 15వ వార్డు కౌన్సిలర్ గన్నారం సుస్మిత ప్రశాంత్ కుమార్

ఆధ్వర్యంలో వార్డు సభ ఏర్పాటు చేయడం జరిగింది..



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 10 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణం 15వ వార్డులో వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టౌన్ సిఐ నాయుడు, ఎస్సై, ఏ ఎస్ ఐ, వాళ్ల ఆఫీసర్ స్రవంతి ఆత్మ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి పూజారి ప్రభాకర్ టేకుల భూపాల్ ఆర్టీసీ లక్ష్మయ్య యువజన నాయకులు తోట జగన్మోహన్ సచిన్ మైనార్టీ నాయకులు ఇంతియాజ్ 15వ వార్డు సమైక్యల ఆర్పి మేడం, శ్రీలక్ష్మి గంగాదేవి డ్వాక్రా సంఘాల లీడర్స్ మైనార్టీ సోదరులు ,సోదరీ మణులు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది. అందరూ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి మంచి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో వాడు అభివృద్ధికై సలహాలు ఇవ్వడం జరిగింది.

# ప్రజాసేవలో ముందుండే యువ నాయకుడు పబ్బే ప్రవీణ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

తెలిపిన సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** నందిగామ మండలంలోని చేగూర్ గ్రామ 8వ వార్డు సభ్యుడు పబ్బే ప్రవీణ్ జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొంటున్న పబ్బే ప్రవీణ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ గ్రామ ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవులమంద శివశంకర్, వార్డు సభ్యులు మాన్క సురేష్ యాదవ్, మంచనపల్లి భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీను, ఎండీ కాలేద్, గునుగుర్తి రాజశేఖర్, మాజీ వార్డు సభ్యుడు పబ్బే శ్రీశైలం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గ్రామస్తులు జింగ కుమార్, కావలి శంకర్, ఏరోళ్ల ప్రవీణ్, పబ్బే విజయ్, పబ్బే నరేందర్, కృష్ణ, రవి, పవన్, వంశీ తదితరులు పాల్గొని పబ్బే ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 34 వార్డు సభ నిర్వహించారు.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 10 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో 34 వార్డులో జరిగిన వార్డు సభ లో పాల్గొన్న సంగారెడ్డి పట్టణ సిఐ రాము నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నిబంధనలు పాటిస్తూ ఇతరులకు హాని కలవకుండా మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని తెలియజేశారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, టీనేజ్ యువత మత్తు పదార్థాలకు బానిస లు కాకుండా తల్లిదండ్రులు నిఘా ఉంచాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రజలు పోలీస్ వారి సూచనలు పాటించి దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు యువత బహిరంగ ప్రదేశాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ , సమ్రీన్ బేగం అధ్యక్షత వహించగా మున్సిపల్ వార్డు ఆఫీసర్ స్థానిక నాయకులు, ఎండి అన్వర్ శ్రీధర్ మహేంద్ర మహిళా సంఘం నాయకురాలు విజయ జ్యోతి మెస్మా ఆర్టీ శోభ బి ఎల్ వో లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొని వివిధ ప్రభుత్వ పథకాల గురించి వార్డు సభకు హాజరైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ 34వ వార్డు ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదు దరఖాస్తులను నమోదు చేసుకున్నారు. త్వరలో అంచలంచెలుగా 34 సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

# చేగూర్ యువ నాయకుడు పోలం బబ్లు యాదవ్

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పొలం బబ్లు (రమేష్) యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి బబ్లు యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామిళ్ల విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ, యువ నాయకుడిగా పొలం బబ్లు యాదవ్ గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలు, సుఖసం తోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగ్గుడెం రవి, వార్డు సభ్యుడు పబ్బే శేఖర్, ఎర్రోళ్ల నర్సింహా, గారెల జంగయ్య, వడ్ల శ్రీనివాస్ చారి, గారెల గోపాల్, నాశమొల్ల జంగయ్య, ఎర్రోళ్ల ప్రశాంత్, రెనట్ల సిద్ధు, నల్లగాపు బాలరాజ్ తదితరులు పాల్గొని బబ్లు యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తల సందడి నెలకొనగా, బబ్లు యాదవ్‌కు పలువురు అభిమానులు, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాంధీ పైఅభివృద్ధి నిరోధకుల వ్యాఖ్యలకు ఖండన..

కాంగ్రెస్ పార్టీ నేత డి ఎస్ ఆర్ కె ప్రసాద్..



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జూన్ 10:** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండా గా, ప్రజల కోసం, ప్రజల పక్షాన, ఎండ అనక, వాన అనక, కష్ట పడుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రియతమ శాసనసభ్యులు అరెకపూడి గాంధీ . ఈ నియోజకవర్గాన్ని గత 12 సంవత్సరాలుగా అభివృద్ధే ధ్యేయంగా లక్ష్యం గా పని చేస్తున్న మహోన్నత లక్ష్యం కలిగిన నాయకుడు. అందుకే ఆయనకు ఏ ఎలక్షన్ లో అయినా ప్రజలు ఆయన వైపు ఉంటున్నారు. ఈ మధ్య కొద్ది మంది ఆయన అంటె నచ్చని లేక గిట్టని, లేక అభివృద్ధి నిరోధకులు, కు విమర్శలు చేయడం తప్ప, ప్రజలు ఎల్లవేళలా ఆయనకు నీరాజనాలు పలుకుతున్నారు. 8 వ తేదీన ముఖ్యమంత్రి పాల్గొన్న మియాపూర్ లో జరిగిన సభ జయప్రదం కావడం చూసిన తర్వాత అతి కొద్ది మంది, వారి వారి రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకం గా మారిందని గ్రహించి ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం సోషల్ మీడియాలో చూసేము. ముఖ్యంగా విమర్శలకు తావు లేకుండా పని పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని ప్రజలు ఎప్పుడూ ఆశీర్వదిస్తారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదు. అభివృద్ధిని ఆకాంక్షించే వారు ఇలాంటి వ్యాఖ్యలు చేయరు శాసనసభ్యులు అరెకపూడి గాంధీ పదే పదే ఒకటే చెపుతారు, రాజకీయాలు అయిదు సంవత్సరాలలో ఆఖరి రెండు నెలలు చేసుకుందాము, మిగిలిన 58 నెలలు ప్రజలకు పార్టీలకతీతంగా ప్రజా సేవ, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేద్దాము అని. అయినా కొద్దిమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, వారి రాజకీయ స్వప్రయోజనాల కోసమే విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఇకనైనా పద్ధతి మార్చుకుని మాట్లాడాలి, మీ స్థాయి ని మరచి విమర్శలు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ హెచ్చరించారు. మా నాయకుడికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉందని, ఇంకొక సారి అలాంటి వ్యక్తి పట్ల అనాలోచిత వ్యాఖ్యలు చేస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన మీ పార్టీ అధినాయకుడికి ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పేరో మీరు మర్చి పోవద్దు అని హితవు పలికారు.

# తీగాపూర్‌లో ఆధునిక ఐమాక్స్ లైట్ల వెలుగులు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** గ్రామాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, సొంత నిధులతో ఏర్పాటు చేసిన మూడు ఐమాక్స్ లైట్లను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి రోజు ఏదో ఒక గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఆధునిక ఐమాక్స్ లైట్ల ఏర్పాటు వల్ల గ్రామంలో రాత్రి వేళల్లో వెలుతురు సమస్య తగ్గడంతో పాటు ప్రజల భద్రతకు కూడా దోహదపడుతుందని అన్నారు. గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ నర్సింహా రెడ్డి, మల్లాపూర్ తండా సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాదారం నరసింహులు గౌడ్, సోమ్లా నాయక్, జే అనిత శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్చెరు పట్టణంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై దిశా నిర్దేశ సమావేశం






పాల్గొన్న బి.ఆర్.ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.

పటాన్చెరు పట్టణంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు గార్ల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వాణకు సంబంధించి పటాన్చెరు పట్టణంలోని పీవీ నరసింహ ఆడిటోరియంలో ఈరోజు దిశా నిర్దేశ సమావేశం నిర్వహించారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బూత్ స్థాయి నుంచి చేపట్టాలని పిలుపునిచ్చారు. ఒక బూత్ బాధ్యుడిని నియమించిన ప్రత్యేక డిజిటల్ సభ్యత్వ నమోదు అనువర్తనం ద్వారా భారీ సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. పార్టీ సూచనల మేరకు డివిజన్ పరిధిలోని ప్రతి బూతులో సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని వేగవంతం చేయా లని, స్మార్ట్ ఫోన్ ద్వారా అవగాహన కలిగిన యువ తతో పాటు అనుభవం ఉన్న సీనియర్ బూతు సమన్వ యకర్తలను ఎంపిక చేసి ఇంటింటికి వెళ్లి నమోదు చేపట్టాలని అన్నారు. ప్రజలతో మరింత మమేకమై పార్టీ సిద్ధాంతాలు ప్రజాసం క్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి నెరవేయాలని కార్య కర్తలకు సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని సభ్యత కార్యక్రమాన్ని ప్రజలతో పార్టీకి ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే విధంగా మలచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, జి రాజు, వెంకటేష్, నవీన్ రెడ్డి, శంకర్, షకీల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు మరియు ఎంపీ ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తూరులో రూ.35 లక్షలతో ముదిరాజ్ భవనానికి భూమిపూజ

# ముదిరాజ్‌ల అభ్యున్నతికి అండగా ఉంటా: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ముదిరాజ్ సంఘానికి శాశ్వత వేదికగా నిలిచే ముదిరాజ్ భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవనానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తాజా మాజీ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, ముదిరాజ్ సంఘం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కస్తూర్బా హాస్టల్ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తూరుమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జే. సుదర్శన్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తాజా మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, యాదయ్య, జయమ్మ, జనార్దన్ చారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘానికి సొంత భవనం -- అభివృద్ధి దిశగా కీలక అడుగు స్థానిక ముదిరాజ్ సంఘం ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ భవనం సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలవనుందని నాయకులు పేర్కొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదానికి రద్దు చేయించిన







**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీతో ప్రజల్లో ఆనందం వ్యక్తం చేస్తున్న సిద్ధాపూర్ గ్రామస్తులు**

**వర్షం వ్యక్తం చేసిన సిద్ధాపూర్ గ్రామ ప్రజలు యువకులు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుపై నెలకొన్న వివాదానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో తెరపడింది. సిద్ధాపూర్‌లో ఎలాంటి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కాబోదని ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇవ్వడంతో మండల ప్రజలు, రైతులు, యువత, మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రజల భూములు ఉపాధి, అభివృద్ధి కోసం మాత్రమేనని, చెత్త డంపింగ్ యార్డ్‌ల కోసం కాదని ఎమ్మెల్యే స్పష్టం చేయడం హర్షణీయమన్నారు.
డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమంలో జేఏసీ కమిటీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, యువత, ప్రజాప్రతినిధులు కలిసి చేసిన పోరాటం ఫలించిందని తెలిపారు. సమస్యను జీహెచ్ఎంసీ కమిషనర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**సిద్ధాపూర్‌కు ఎలాంటి ఢోకా లేదు: సర్పంచ్ బాసు నాయక్**

సిద్ధాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై వస్తున్న ప్రచారాలకు పూర్తిగా తెరపడిందని సర్పంచ్ బాసు నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే హామీతో గ్రామ ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు తొలగిపోయాయని చెప్పారు. గ్రామ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా ఇకపై మరింత ముందుకు సాగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రజా పోరాటానికి ఘన విజయంజేఏసీ కమిటీ చైర్మన్ అంబటి**

జేఏసీ కమిటీ చైర్మన్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం ప్రజల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ప్రజల ఆందోళనలను గుర్తించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో వివాదానికి ముగింపు లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువత, మహిళలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల పర్యావరణ హక్కుల కోసం సాగిన పోరాటం విజయవంతం కావడం సంతోషకరమన్నారు.

**ఎమ్మెల్యే శంకర్‌కు కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్ బి పల్లి గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ నెంబర్ లింగారం సురేష్ గౌడ్ మాట్లాడుతూ సిద్ధాపూర్ చెత్త డంపింగ్ యార్డ్



ప్రతిపాదనను రద్దు చేయించి ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను అడ్డుకోవడం నాయకత్వానికి నిదర్శనమని కొనియాడారు. జేఏసీ కమిటీ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువత మరియు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ రద్దుతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని, ఇక అభివృద్ధి, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.

## ఘనంగా పబ్బే ప్రవీణ్ జన్మదిన వేడుకలు

# చేగూర్‌లో సందడి చేసిన జన్మదిన వేడుకలు

**-- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ 8వ వార్డు సభ్యుడు పబ్బే ప్రవీణ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ యువత, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భం గా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పబ్బే ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం, ఎంపీ గిరి గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, మనుక రవి, కొత్తూరు రాజు, మల్లపురం విజయ్, పబ్బే నరేందర్, కందడ కుమార్, బయిండ్ల రవి, గడ్డమిది రమేష్, పబ్బే రమేష్, పబ్బే విజయ్‌తో పాటు గ్రామ యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పబ్బే ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొనగా, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

# తమ గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనంతో తరలిరావాలి

**వైఎస్సార్సిపి మండలంయువజన విభాగం అధ్యక్షులు "అజయ్ కుమార్"**

**12-06-2026 కృష్ణాపురం జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ**



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** ఆమదాలవలస నియోజక వర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ మరియు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మోసాలను తెలియజేసి చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా తేదీ:12-06-2026న ఉదయం గం.09.30 లకు ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్సీపీ కార్యాలయం నుండి కృష్ణాపురం జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ జరుగును. ఈ ర్యాలీ మన జగనన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపమని పిలుపునివ్వడం వలన మన నాయకులు అందరూ తమ తమ గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనాలతో పాల్గొని, ఈ కార్యక్రమం ద్వారా మోసపూరిత చంద్రబాబుకు, వస్తున్నది మన జగనన్న ప్రభుత్వం అనే హెచ్చరిక పంపాలని నమస్కరిస్తూ కోరుచున్నాను.

# డీ. నిర్మలా ప్రేమానందం పెళ్లిరోజు ఉత్సాహంగా నిర్వహించారు.




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 10, సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామానికి చెందిన డి నిర్మల ప్రేమానందం గార్ల వివాహ వార్షి కోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణం లో వివాహ వేడుకలు నిర్వహిం చినారు. ఈ వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు ,మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకొని పూల మాలతో శాలు వాలతో సత్కరించారు. వారు మాట్లా డుతూ భగవంతుడు మీ దంపతులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వ ర్యాలు సిరిసంపదలు, కలగజేయాలని నిండు నూరేళ్లు అవధులు లేని ప్రేమా నురాగాలతో ఉండే విధంగా భగవంతుడు మిమ్మల్ని దీవించాలని ఆశీర్వదించాలని కోరినారు. ఈ సందర్భంగా, డి ప్రేమానందం , రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ డైరెక్టర్, మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు , వివిధ ప్రజా సంఘాల నాయకులు, పార్టీలకు చెందిన నాయకులు, విద్యార్థి ఉద్యోగ సంఘాల నాయకులు,మాకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసినందుకు వారందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. మీ ఆశీస్సులు ,దీవెనలు మాపైన ఎల్లకాలం ఉండాలని వారిని కోరినారు.

# సీడీ తాండాలో తడి-పొడి చెత్త వేరు చేస్తేనే పరిశుభ్రమైన గ్రామం సాధ్యం గ్రామ సర్పంచ్

**గబ్రు చౌహాన్ పాల్గొన్న నందిగామ ఇంచార్జ్ ఎంపీడీవో అరుంధతి**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం తడి, పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలని నందిగామ ఇన్‌చార్జ్ ఎంపీడీవో సిహెచ్ అరుంధతి సూచించారు. బుధవారం నందిగామ మండలంలోని చాకల్ దాని గుట్ట తాండాలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తడి-పొడి చెత్త అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుంధతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాల విజయవంతానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేయాలని సూచించారు. చెత్తను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ, గ్రామంలో ఇంటింటికీ తడి, పొడి, ప్రమాదకర చెత్త వేర్వేరుగా సేకరించే విధానంపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి మూడు డబ్బాలను పంపిణీ చేసి చెత్త వర్గీకరణను ప్రోత్సహిస్తున్నామన్నారు. తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేసి వ్యవసాయం, మొక్కల పెంపకానికి వినియోగించవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ ఉపయోగించుకునే అవకాశముందని వివరించారు. గ్రామాభివృద్ధి, స్వచ్ఛత లక్ష్యాల సాధనలో ప్రజలు భాగస్వాములై చెత్త నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చక్రధర్ గౌడ్, ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గండి మైసమ్మ లో కొత్తగా



**తెలుగు జ్యోతి జూన్ 10 హైద్రాబాద్:** ఏర్పాటు చేసిన హోటల్ జెన్ జీ లావిష్ స్టే ఇండి మండి హోటల్ ను నర్సారెడ్డి భూపతి రెడ్డి హోటల్ నిర్వాహకులు తో పాటు ఘనంగా ప్రారంభమయ్యాయి.

## గుండాల యాదయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండాలు వేణుగోపాల్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 10** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన యాదయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాలు వేణుగోపాల్ యాదయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేయించి వేడుకల్లోపాల్గొన్నారు.యాదయ్య ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించిన గుండాలు వేణుగోపాల్, సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని అభినందించారు. గ్రామ ప్రజలు, స్నేహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మనీలా అశోక్, శేఖర్ , గుండాల అనిల్, అశోక్, మారేపల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని యాదయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## షాద్‌నగర్ కొత్తూరు రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

ప్రాణనష్టం నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని

తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్ డిమాండ్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జూన్ 10** షాద్‌నగర్ నుంచి కొత్తూరు వరకు ఉన్న ప్రధాన రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో ఆందోళన కలిగి స్తున్నాయని కొత్తూరు మున్సి పాలిటీ 9వ వార్డు తాజా మాజీ కౌన్సి లర్ మాదారం నరసింహా గౌడ్ పేర్కొ న్నారు. అధిక వేగం తో వా హనాలు నడపడం వల్ల ప్రమాదాల సంఖ్య రోజురో జుకూ పెరుగు తోందని, ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రహదారి వెంబడి సీసీ కెమెరాలు అమర్చి వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులు, జాతీయ రహదారి శాఖను కోరారు.అదేవిధంగా రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సిగ్నల్స్, వీధి దీపాల ఏర్పాటుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ రహదారిపై భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి ప్రమాదాలను అరికట్టాలని అధికారులను కోరారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## సేవే ధ్యేయంగా... సమాజ సేవలో ఆదర్శంగా నిలిచిన కల్పనా అసోసియేట్స్ ఎండీ వి. జగదీశ్వరా చారి

### జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ అనాధ పిల్లలు దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు సహాయంలి





**తెలుగుజ్యోతి మల్కాజ్‌గిరి:10 జూన్** కల్పనా అసోసియేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వి. జగదీశ్వరా చారి జన్మదిన వేడుకలు ఈరోజు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా అనాధ పిల్లలు, దృష్టిలోపం ఉన్న విద్యార్థుల మధ్య నిర్వహించిన సేవా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అనాధ పిల్లలకు మరియు దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, విద్యా సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. వందలాది మంది చిన్నారులు ఈ సేవా కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు చిన్న యాదవ్, మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు భారీ సంఖ్యలో హాజరై జగదీశ్వరా చారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవ పట్ల ప్రత్యేకమైన నిబద్ధత కలిగిన జగదీశ్వరా చారి ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును సేవా కార్యక్రమాల మధ్యనే జరుపుకోవడం విశేషం. అనాధ పిల్లలకు విద్యా సహాయం, పేదలకు అన్నదానం, అవసరమైన వారికి ఆర్థిక మరియు సామాజిక సహకారం అందించడం వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏడాది బోనాల ఉత్సవాలను కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తూ సంప్రదాయాలకు, సంస్కృతికి తనవంతు సేవ అందిస్తున్నారు. ప్రజలతో మమేకమై, సేవా కార్యక్రమాల ద్వారా మంచి గుర్తింపు పొందిన జగదీశ్వరా చారి సేవా స్ఫూర్తిని పలువురు ప్రముఖులు కొనియాడారు. జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను చాటిచెప్పేలా ఉండటంతో కార్యక్రమానికి హాజరైన వారందరూ జగదీశ్వరా చారి ని అభినందించి, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. నేటి కాలంలో చాలామంది తమ పుట్టినరోజులను ఆడంబరంగా జరుపుకుంటారు. కానీ కల్పనా అసోసియేట్స్ ఎండీ వి. జగదీశ్వరా చారి మాత్రం తన జన్మదినాన్ని అనాధ పిల్లలు, దృష్టిలోపం ఉన్న చిన్నారుల మధ్య జరుపుకోవడం ద్వారా తన గొప్ప మనసును మరోసారి చాటిచెప్పారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే తనకు నిజమైన పుట్టినరోజు ఆనందమనే భావనతో స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. సమాజంలో ఎంతోమంది పుట్టినరోజులు చేసుకుంటారు, కానీ అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపే వారు చాలా అరుదు. ప్రతి సంవత్సరం సేవా




కార్యక్రమాల ను తన జన్మ దిన వేడుకల్లో భాగంగా నిర్వ హిస్తూ, అనాధ పిల్లలు, పేద కుటుంబాలు, దివ్యాం గులకు సహాయం చేయడం జగదీశ్వరా చారి ప్రత్యేకత. అలాంటి సేవామూర్తికి ఎన్ని కృతజ్ఞతలు తెలిపినా తక్కువే. ఆయన సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఇవ్వాలని అందరూ ఆకాంక్షించారు

## శేరిలింగంపల్లి జోన్‌లో నీటి నిల్వలపై అధికారుల పరిశీలన





క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు

డ్రైనేజీ మెరుగుదలకు తక్షణ చర్యల ఆదేశాలు

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి :10 జూన్** కమిషనర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జి. సృజన ఐఏఎస్, జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి జోన్ నారాయణ్ అమిత్ ఐఏఎస్, సూపరింటెండింగ్ ఇంజనీర్ మరియు డిప్యూటీ కమిషనర్‌లతో కలిసి ఈరోజు జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించారు. ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద మరియు సంతోష్ ధాబా పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన నీటి నిల్వలను ప్రత్యక్షంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో అంచనా నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యల మూలాలను గుర్తించి, డ్రైనేజీ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. వర్షపు నీరు సజావుగా పారేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ పరిష్కారాలు అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు

జర్నలిస్టుల ఇళ్ల సమస్య

పరిష్కారానికి చర్యలు కోరుతూ కృతజ్ఞతలు

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి: 10 జూన్** తెలంగాణ పిఎసి చైర్మన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని బుధవారం శేరిలింగంపల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినందుకు ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. మియాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ఈ సమస్యను ప్రస్తావించి, భూ కేటాయింపు కోసం ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో చందా నగర్‌లో కేటాయించిన ఒక ఎకరా స్థలానికి అదనంగా మరో ఎకరా ప్రభుత్వ భూమిని కేటాయిం చేందుకు చర్య లు తీసుకో వాలని కోరా రు. దీనిపై ఎమ్మెల్యే గాం ధీ సాను కూలంగా స్పం దించి, జర్నలిస్టుల సొం తింటి కలను నెరవేర్చేం దుకు తన వంతు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఇప్పటికే కేటాయిం చిన ఒక ఎకరా స్థలానికి సర్వే నిర్వహిం చాలని తహసీల్దార్‌కు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే పక్కనే ఉన్న మరో ఎకరా భూమిని కూడా కేటాయించే దిశగా చర్యలు తీసుకుం టానన్నారు.



గతంలో సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన భూమిని ఇతర ప్రాంతానికి మార్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి




**ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటాం: కాట రాజేష్ గౌడ్**

**పటాన్చెరు , జూన్ 10: తెలుగు జ్యోతి** పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ కాట రాజేష్ గౌడ్ గారు కాలనీ వాసులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల మధ్యకు వెళ్లి ప్రత్యక్షంగా సమస్యలను వినడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాల నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ప్రజలు వివరించిన ప్రతి అంశాన్ని ఓర్పుగా విన్న కాట రాజేష్ గౌడ్ గారు, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఎమ్మెల్యే గారి దృష్టికి మరియు మాజీ మంత్రి హరీష్ రావు గారి దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడతామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. కాలనీ వాసులు తమ సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వచ్చిన కాట రాజేష్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఈ కార్యక్రమం కాలనీలో విశేష స్పందన పొందింది.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి - 100 ఫీట్ రోడ్డు విస్తరణ వేగవంతం

## ఉషముళ్లపూడి కమాన్ గాజులరామరం మార్గంపై అధికారులతో సమీక్ష

## నాణ్యత, సమయపాలనపై కఠిన ఆదేశాలు





**తెలుగుజ్యోతి ఆల్విన్ కాలనీ : 10 జూన్:** ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఉషముళ్లపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారిపై చేపడుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ రహిత, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను ప్రజలకు అందించేందుకు రాజీ లేని కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఈ కీలక పనులను మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సిఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి మరియు ఎలక్ట్రికల్ విభాగాల అధికారులతో కలిసి ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతి, క్షేత్రస్థాయి సమస్యలు, అడ్డంకులు మరియు ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను వివరంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉషము ళ్లపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ రహదారి నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో బాధపడుతున్నదని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టినట్లు తెలిపారు. గతంలో అధికారులతో కలిసి ఉషముళ్లపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర నిర్వహించి సమస్యలను ప్రత్యక్షంగా అధ్యయనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ పనులను వేగవంతం చేయాలని, అవసరమైన ప్రణాళికతో తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారి మధ్యలో ఉన్న బండరాళ్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. పనుల సమయంలో దెబ్బతిన్న తాగునీటి పైప్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించాలని, రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు.రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేయడం జరుగుతుందని, రోడ్డు డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ 100 ఫీట్ రోడ్డు పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గి ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుందని తెలిపారు. మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి అలసత్వం ఉండదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత అని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జలమండలి, సిఎంసి ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు, ఈఈ గోవర్ధన్, ఏఈ సాయి యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, డీజీఎం శ్రీనివాస్ రాజు, డీఈ శ్యామ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైతు సదస్సులో "ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ "




**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం, పెద్దపేట పంచాయతీ లో జరుగు తున్న డాక్టర్.వై. యస్.ఆర్ ఉద్యానవన పరిశోధన సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు. డాక్టర్.వై. యస్.ఆర్ ఉద్యానవన పరిశోధన సమావేశం గురించి కొన్ని విష యాలు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రైతులు వాటికి సంబంధిం చిన సిబ్బంది పాల్గొన్నారు.

# అంజయ్యనగర్, సిద్ధిక్ నగర్ సమస్యలపై జలమండలి అధికారులకు వినతి

**డ్రైనేజీ పొంగిపొర్లడం, తాగునీటి ఇబ్బందులు**

**తక్షణ పరిష్కారానికి కాలనీ వాసుల డిమాండ్**



**తెలుగుజ్యోతి కొండాపూర్, 10జూన్ :** అంజయ్యనగర్, సిద్దిక్ నగర్ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్థానిక కాలనీ వాసులు బుధవారం జలమండలి అధికారులకు వినతి పత్రం అందజేశారు. జలమండలి డీజీఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ విక్రమ్ రెడ్డిని కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ నీరు ప్రతిరోజూ రోడ్లపై పొంగిపొర్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. స్మశానవాటికలోకి డ్రైనేజీ నీరు చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, మేన్ హోల్స్‌లో పేరుకుపోయిన మట్టి, ఇసుకను తొలగించేందుకు అదనపు సిబ్బంది మరియు యంత్రాలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తయిన తర్వాత కూడా సీసీ రోడ్లు వేయకపోవడంతో చెత్త వాహనాలు కూడా రాలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు మట్టిలో కూరుకుపోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజయ్యనగర్ కాలనీ అధ్యక్షుడు ఎం. నరసింహసాగర్, బీజేపీ కొండాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎం. ఆంజనేయులు సాగర్, కృష్ణ మేస్త్రి, ఆంధ్ర శ్రీను, పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కార్డేలియా క్రూయిజ్ విహారం

**విశాఖపట్టణం** పర్యాటకులకు పండగ లాంటి వార్త. విశాఖలో కార్డేలియా క్రూయిజ్ విహారానికి సిద్ధమైంది. జూన్ 22 నుంచి జూలై 15వ తేదీ వరకూ సముద్రంలో విహరించే అవకాశం మీ ముందు ఉంది. ఈ వివరాలను ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఇక ఈసారి విశాఖ నుంచి చెన్నైకు నాలుగుసార్లు, చెన్నై నుంచి విశాఖకు నాలుగుసార్లు కార్డేలియా క్రూయిజ్ షిప్ విహరించనుంది.తెల్లారి లేచింది మొదలు ఉరుకుల పరుగుల జీవితం.. ఈ కాంక్రీట్ జంగిల్‌లో మనిషన్నవాడు కాస్తా మెషీన్‌గా మారిపోతున్నాడు. రూపాయి వెంట పరుగులతో లైఫ్ స్టైల్ మారి.. అసలైన జీవితాన్ని మర్చిపోతున్నాడు. ఉన్నది ఒకటే జిందగీనని మరిచి.. ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలనే విషయాన్ని విస్మరిస్తున్నాడు. మీరు కూడా ఇలాంటి రొటీన్ బోరింగ్ లైఫ్ స్టైయిల్‌తో అలసి పోయారా.. వెనక్కి తిరిగి చూస్తే ఉద్యోగం, జీతం తప్ప జీవితం లేదని భావిస్తున్నారా.. అలాంటి వారికో అద్భుత అవకాశం.. రోజువారీ పనులను పక్కనబెట్టి, సరదాగా విహరించాలనుకునేవారికి మంచి ఛాన్స్. విలాసవంతమైన భారీ క్రూయిజ్ షిప్‌లో సముద్రంలో విహరించే అవకాశం ఇప్పుడు మీముందు ఉంది. విశాఖపట్నంలో కార్డేలియా క్రూయిజ్ షిప్ విహారం ఈ నెల నుంచి మొదలుకానుంది. ఈ విషయాన్ని ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.విజయమోహన్ వెల్లడించారు. ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధ్యక్షుడు.. కార్డేలియా క్రూయిజ్ షిప్ విహారం వివరాలను వెల్లడించారు. జూన్ 22 నుంచి జులై 15 వరకూ ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జూన్ 22వ తేదీన కార్డేలియా క్రూయిజ్ చెన్నై నుంచి బయల్దేరుతుంది.

## శాతవాహన వ్యాపార వాణిజ్య నిర్వహణ కళాశాల నూతన ప్రిన్సిపల్ నియామకం

**కరీంనగర్ :** శాతవాహన విశ్వవిద్యాలయంలోని వ్యాపార, వాణిజ్య నిర్వహణ కళాశాల (కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్) కళాశాల నూతన ప్రిన్సిపల్ గా డాక్టర్ శ్రీరంగప్రసాద్ ను నియమిస్తూ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆదేశాలు జారీ చేయగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ నియామక పత్రాలు అందజేయగా విసి సమక్షంలో అందుకున్నారు. డాక్టర్ రంగప్రసాద్ ప్రస్తుతము బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా ఐక్యూఏసి డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు ఆయన శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేశారు. అనేక కార్యశాల సదస్సులు బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో నిర్వహించి పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ

**పాడేరు :** ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ నేడు అనగా11వ తేది గురువారం ఉదయం 6 గంటలకు 500 మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిషాంతి . టి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ రేపు నిర్వహించబోయే యోగా కార్యక్రమానికి పాడేరు ఐటిడిఏ పివిటిజి ఏపీవో వెంకటేశ్వరరావు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. యోగా కార్యక్రమంలో 500 మందికి తక్కువ కాకుండా పాల్గొనే విధంగా ఏర్పాట్లు చూడాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు యోగా కార్యక్రమంలో నిర్వాహకులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. యోగ కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు, మ్యాట్లు, యోగాసనాలు వేయడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ తాగునీటి సదుపాయం, అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అందరూ విధిగా కామన్ యోగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. స్కూల్, కాలేజ్ విద్యార్థులు, ఎన్ సిసి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.ప్రజాప్రతినిధులు , ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలన్నారు.

## ఊరూరా ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.మానకొండూర్ లో...మానకొండూర్ మండల కేంద్రంలోనే కాకుండా కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, ,నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురవెల్లి, ఊటూరు,పచ్చునూరు,వెల్ది, సదాశివపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు.బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, గొల్లెన కుమార్, బుర్ర శ్రీధర్, రామడుగు హరీశ్, దూలం దేవేంద్ర, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, వరాలచారి, జేడి శ్యామ్, బుర్ర శ్రీకాంత్,కనకం కుమార్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ,సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో...శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కొత్తగట్టు టెంపుల్ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉప్పుగళ్ల మల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కె .చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.తిమ్మాపూర్ మండలంలో...తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి,తమ్మనవేణి రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.గన్నేరువరం మండలంలో...గన్నేరువరం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, బుర్ర తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచారు.బెజ్జంకి మండలంలో...బెజ్జంకి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఇల్లంతకుంట మండలంలో...ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, మాతంగి అనిల్, బి.రమేశ్, ఆకుల వెంకన్న తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి చౌరస్తాలోట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**సికింద్రాబాద్ :** ఇతర కారణాలతో చనిపోతున్న వారి కంటే కూడా రోడ్డు ప్రమాదలలో చనిపోతున్న వారి సంఖ్యే ఎక్కువగా ఉంటుందని, ఇది చాలా బాధాకరమని మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నేడు బోయిన్ పల్లి చౌరస్తాలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, ఎక్సైజ్, ఆర్టీఏ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో డీసీపీ ముఖ్యాతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చిన్న చిన్న తప్పిదాలతో ప్రమాదాల బారిన పడి విలువైన ప్రాణాలు పోగొట్టుకోవడం, క్షతగాత్రులుగా మారడం జరుగుతుందని పేర్కొన్నారు. వాహన దారులే కాకుండా పాదాచారులు, పిల్లలకు కూడా ట్రాఫిక్ నియమ నిబంధనాలపై అవగాహన కల్పించడం ఎంతైనా అవసరమని వెల్లడించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి







**ముంపు ప్రాంతాల్లో అర్థరాత్రి పర్యటన**

**అధికారులకు అత్యవసర చర్యల ఆదేశాలు**

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి:10 జూన్** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం తప్పితే ఎవరూ బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ సూచించారు. నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి వైభవ్ కాలనీ, మాదాపూర్ మరియు పలు కాలనీలలో ఏర్పడిన సమస్యలను ఆయన అర్ధరాత్రి స్వయంగా పరిశీలించారు. ముంపు ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను అంచనా వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల కారణంగా కాలనీల్లో ఏర్పడిన సమస్యలను గుర్తించి, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాన్‌సూన్ సిబ్బంది, ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రజలు వర్షం సమయంలో అవసరం లేకుండా బయటకు రాకూడదని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, బయటకు వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు ఏవైనా ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు లేదా తన కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, కాలనీల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రతి సమస్యకు వెంటనే స్పందించేలా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు.

**వర్షకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు:**

తడిసిన విద్యుత్ స్థంబాలను తాకరాదు, తడి చేతులతో మోటార్లు, స్విచ్‌లు ముట్టుకోరాదు, విద్యుత్ లైన్‌కు తగిలిన చెట్లు, కొమ్మలను తాకరాదు, తెగిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి, ఇంటి స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాదు, బయట లైట్లు నీటితో తడవకుండా చూడాలి, చిన్న పిల్లలను విద్యుత్ పరికరాల వద్దకు రానివ్వకూడదు, వర్షం సమయంలో ఎలక్ట్రానిక్ పరికరాలు ఆఫ్ చేయాలి, ఉరుములు మెరుపులు ఉన్నప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయాలి, కరెంట్ లైన్ కింద మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు, ఈ సూచనలను పాటిస్తూ ప్రజలు తమ భద్రతను కాపాడుకోవాలని పిఎసి చైర్మన్ సూచించారు.

# ఆగని నీటి యుద్ధం



**హైదరాబాద్ :** నీళ్లు, నిధులు, నియామకాలు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు ఊపిరిలూదిన ప్రాథమిక నినాదాం. కానీ, ఆ నినాదాలు నినాదాలుగానే మిగిలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం (12 ఏళ్లు) గడిచినా ఉమ్మడి ప్రాజెక్టుల నీటి వినియోగంలో నదీ జలాల వాటాల పంపకంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటి కీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉంది. కృష్ణా జలాల్లో ఇరు రాష్ట్రాలకు వాటాల కేటాయింపులో అప్పటి ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించకపోవడంతో నష్టపోయామని మేధావులు, ఇంజినీర్లు, తెలంగాణ వాదులు అంటున్నారుకనీసం నిర్ణయించిన వాటాను సైతం ఉపయోగించుకో కుండా.. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు వత్తాసు పలుకుతుండటాన్ని వారు ఎత్తిచూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి ఇంకా దిగజారిందని, పక్క రాష్ట్రానికి గేట్లు బార్లా తెరవ డంతో.. వాటాను మించి ఉపయోగించుకుంటుందని తెలంగాణ ఇంజినీర్లు చెబు తున్నారు. స్వరాష్ట్రంలోనూ జరుగుతున్న ఏపీ జల దోపిడీని పాలకులు చూసీ చూడనట్టుగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదట్లో ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కృష్ణా జలాలను 66:34 నిష్పత్తిలో వినియోగించుకోవాలి. అయితే ఈ ఒప్పందమే సరికాదని అందరూ అంటుంటే.. అసలు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమైనా కృష్ణా జలాలను వినియోగించుకున్నారా అంటే.. అదీ లేదని అధికారిక గణాంకాలను చూస్తే అర్థం అవుతుంది. గడిచిన 12 ఏళ్లలో కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ వినియోగించిన మొత్తం శాతం 826.64 కాగా.. ప్రతి సంవత్సరం సగటున 68.88 శాతం (ఏపీకి 66 శాతం వాటా) తరలిస్తోంది. అంటే సగటున ప్రతి సంవత్సరం సుమారు 3 శాతం నీటిని అదనంగా వాడుకుంటున్నట్టుగా చెప్పవచ్చు. తెలంగా ణ విషయానికి వచ్చేసరికి.. 12 ఏళ్లలో 374.36 శాతం.. అంటే ఏటా సగటున 31.19 శాతం జలాలను మాత్రమే వాడుకున్నది.ఈ లెక్కన ప్రతి సంవత్సరం సగటున సుమారు 3 శాతం వరకు (తెలంగాణ వాటా 34 శాతం) కృష్ణా జలాలను తెలంగాణ నష్టపోయిందనే చెప్పవచ్చు. అంటే ఒక సంవత్సరంలో ఎంతమేర తెలంగాణ కృష్ణా నదీ జలాలను వాడుకోవాలో గడిచిన 12 ఏండ్ల లో అంతమేర నష్టపోయినట్టే. ఇది వందల టీఎంసీలలో ఉంటుంది. నిజానికి ప్రత్యేక తెలంగాణ వచ్చిందే.. నీళ్లు, నిధులు, నియామకాలలో దోపిడీ జరుతుందనే. అందుకే దశాబ్దాలుగా పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నారు. కానీ,ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ.. ఇంకా జల దోపిడీ కొనసాగుతూనే ఉందని మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు భగ్గుమంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014-15)లో తెలంగాణ తనకు కేటాయించిన వాటా (34 శాతం)లో కేవలం 30 శాతం మాత్రమే ఉపయోగించుకుంది.కానీ, ఏపీ తనకు కేటాయించిన (66 శాతం) వాటాను మించి 69.92 శాతం జలాలను వినయోగించుకుంది. 2015-17 వరకు ఒకటి.. అర శాతం వరకు తగ్గింది. 2023-24లో ఎన్నికల ప్రభావం కారణంగా 34 శాతానికి మించి చరిత్రలో మొదటిసారిగా తెలంగాణ 36.34 శాతం జలాలను వియోగించుకోవడం ఇక రికార్డు. ఆ తరువాత కూడా కేటాయింపుల దరిదాపుల్లోకి కూడా తెలంగాణ రాలేదు. పుష్కర కాలంలో కేవలం ఒకే ఒకసారి వాటాను మించి కృష్ణా నదీ జలాలను తెలంగాణ ఉపయోగించుకుంది. ఇక మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొంది.. పాలనా పగ్గాలు చేపట్టిన తరువాత.. పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యింది. 2024-25లో 28.27 శాతం జలాలను మాత్రమే తెలంగాణ వినియోగించుకోగా.. ఏపీ మాత్రం 72.73 శాతం తరలించుకుపోయింది. ఇక ఎన్నడూ లేని విధంగా 2025-26లో ఇప్పటి వరకు కేవలం 25.10 శాతం మాత్రమే జలాలను తెలంగాణ వినయోగించుకుంటే.. పుష్కర కాలంలోనే అత్యధికంగా ఏపీ 74.90 శాతం జలాలను తరలించుకుపోవడం గమనార్హం. అంటే ఈ సంతవ్సరం వాటా (66శాతం) కంటే సుమారు 10 శాతం జలాలను అదనంగా తరలించుకుపోవడాన్ని తెలంగాణ మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.ఈ ఏడు ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణ వర్షాలు సరిగ్గా కురవవని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇ ప్పటికే రిజర్వాయర్లలో జలా లు అడుగంటాయి. ఈ నేపథ్యంలో ఏపీ జలచౌర్యానికి అడ్డుకట్ట వేయాల్సిన కాంగ్రెస్ పార్టీ అలసత్వం వహిస్తుంద న్న విమర్శలున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనా పగ్గాలు చేపట్టిన తరువాతనే ఏపీ అధ్యధికంగా జల దోపిడీ చేస్తుండటాన్ని తెలంగాణీయులు ఎత్తిచూపుతున్నారు.

# మెట్రో ప్రాజెక్ట్ 820 కోట్ల నష్టపరిహారం...

**హైదరాబాద్ :** హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. మొత్తం 888 ఆస్తులకు గాను 825 ఆస్తుల సేకరణ పూర్తయిందని, ఇది దాదాపు 93 శాతానికి సమానమని మెట్రో రైలు అధికారులు వెల్లడించారు.మిగిలిన ఆస్తులలో మూడు పురాతన కట్టడాలు వారసత్వ కట్టడాల పరిరక్షణ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. 10 కోర్టు కేసులతో పాటు, మరికొన్ని ఆస్తుల వివాదాలు భూసేకరణ, పునరావాసం, రీసెటిల్‌మెంట్ అథారిటీ (ఎల్ఏఆర్ఆర్) పరిధిలో ఉన్నాయి. కొన్ని ఆస్తులు వక్ఫ్ బోర్డుకు చెందినవని తెలియక గతంలోనే కొనుగోలు చేశామని, ఇప్పుడు నోటీసులు ఇవ్వడంతో వివాదాలు మొదలయ్యాయని కొందరు పేర్కొంటున్నారు.బాధితులకు ఇప్పటికే సుమారు రూ. 820 కోట్ల పరిహారం చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ. మార్గంలో దారుల్‌షిఫా, పాత హవేలీ, హరిబౌలి, అలీజా కోట, శాలిబండ, పంషీర్‌గంజ్, ఫలక్‌నుమా మీదుగా ఈ ప్రాజెక్టు వెళ్తుంది. చారిత్రక కట్టడాలకు హాని కలగకుండా పనులు చేపడుతున్నామని, అలీయాబాద్ వంటి ప్రాంతాల్లో త్వరలో కూల్చివేతలు జరిపి రోడ్డు విస్తరణ చేస్తామని అధికారులు వివరించారు. దీని పర్యవేక్షణ కోసం జనరల్ కన్సల్టెన్సీకి టెండర్లు పిలిచారు.




## గతంలో జరిగిన తప్పులు.. ఎంతో బాధ అనుభవించా: శ్రీజ కొణిదెల



మెగాస్టార్ చిరంజీవి చిన్నకూతురు శ్రీజ కొణిదెల తన కష్టాలపై తొలిసారి పెదవి విప్పింది. చాలాకాలంపాటు తను అనుభవించిన బాధను బయటకు చెప్పుకుంది. ఎట్టకేలకు ఆ బాధ నుంచి బయటకు వచ్చేశానంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేసింది. "నాకే ఎందుకిలా జరుగుతోంది? ఎందుకింత బాధ అనుభవిస్తున్నాను? ఒకదాని వెంట మరొకటి వరుసగా కష్టాలు చుట్టుముడుతున్నాయేంటి? నేనేం పాపం చేశానని ఇంత క్షోభ అనుభవిస్తున్నాను? అని చాలారోజులు నాలో నేనే మథనపడ్డాను. నేను బాధితురాలిని అని బాధపడుతూ కూర్చున్న నేను నెమ్మదిగా ఆ భావన నుంచి బయటకు వచ్చాను. మన జీవితమేంటి.. ఇలా ఉంది! అని బాధపడటానికి బదులుగా దాన్ని మార్చుకునేందుకు ఏం చేయగలం? అని తెలుసుకోవడమే అసలైన మార్పు అని తెలుసుకున్నాను. 'సెల్ఫ్ మాస్టరీ ప్రాజెక్ట్' వల్ల నాలో ఆ మార్పు మొదలైంది. నా ఆలోచనల్లో క్లారిటీ వచ్చింది. జీవితం ప్రశాంతంగా మారింది. నేనేంటో తెలుసుకున్నాను. ఒకప్పుడు నా లైఫ్‌లో జరిగిన తప్పులే నా గుర్తింపును నిర్ధారించాయనుకున్నాను. కానీ, అది తప్పని తెలుసుకున్నాను. బాధ నాలో ఒక భాగమే కానీ, అదే జీవితం కాదని తెలిసొచ్చింది. మనిషిలో ఇంకా ఎన్నో లేయర్స్ ఉంటాయి. వాటిని ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ ఉంటుంటే చాలా బాగుంది" అని చెప్పుకొచ్చింది. ఒకప్పుడు గుండె లోతుల్లో బాధను అనుభవించిన తాను ఇప్పుడు మానసికంగా ఆరోగ్యంగా ఉన్నానంది. ఈ పోస్ట్‌కు నిహారిక కొణిదెల స్పందిస్తూ.. "మై సూపర్ ఉమెన్" అని కామెంట్ పెట్టింది. శ్రీజ కొణిదెల 2007వ సంవత్సరంలో శిరీష్ భరద్వాజ్‌ను పెళ్లి చేసుకుంది. ఏడాది తిరిగేలోపు వీరికి కూతురు నివృతి జన్మించింది. కానీ కొంతకాలానికే భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. 2011లో భర్తపై వరకట్న వేధింపుల కేసు పెట్టి పుట్టింటికి తిరిగొచ్చేసింది. 2014లో వీరికి విడాకులు మంజూరయ్యాయి. 2016లో నటుడు కల్యాణ్ దేవ్‌ను రెండో పెళ్లి చేసుకుంది శ్రీజ. వీరికి 2018లో కూతురు నవిష్క జన్మించింది. కానీ ఈ దాంపత్య జీవితం కూడా ఎంతోకాలం సాగలేదు. 2022లో వీరు విడిపోయారు.

## బాక్సాఫీస్ వద్ద రామ్ చరణ్ జోరు .. వర్కింగ్ డేలోనూ బుక్ మై షోలో రికార్డ్ టిక్కెట్ సేల్స్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన స్పోర్ట్స్ డ్రామా పెద్ది బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలి వారంలోనే భారీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందిన ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ ఎంటర్‌టైనర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. కొన్ని వర్గాల నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ఆ ప్రభావం కలెక్షన్లపై మాత్రం కనిపించడం లేదు. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ మంచి ఆక్యుపెన్సీ నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.315 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా సినిమా అడుగులు వేస్తోంది. ఇక సినిమా క్రేజ్‌కు నిదర్శనంగా బుక్‌మైషోలో నమోదవుతున్న టికెట్ సేల్స్ నిలుస్తున్నాయి. గత 24 గంటల్లోనే 1.27 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. సాధారణంగా వర్కింగ్ డే అయిన బుధవారం రోజున కూడా ఈ స్థాయి బుకింగ్స్ నమోదు కావడం విశేషంగా మారింది. ఇది ప్రేక్షకుల్లో సినిమాపై ఉన్న ఆసక్తిని స్పష్టంగా తెలియజేస్తోంది. పాజిటివ్ మౌత్ పబ్లిసిటీ కూడా సినిమాకు ప్రధాన బలంగా మారింది. ఇప్పటికే సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పంచుకుంటుండటంతో మరింత మంది థియేటర్లకు వస్తున్నారు. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు, యువత నుంచి మంచి స్పందన లభిస్తోందని ఎగ్జిబిటర్లు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అనేక ఏరియాల్లో సినిమా త్వరలోనే బ్రేక్ ఈవెన్ మార్క్‌ను చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ వారం పెద్ద సినిమాల విడుదలలు లేకపోవడం కూడా 'పెద్ది'కి అదనపు ప్రయోజనంగా మారింది. దీంతో రెండో వారంలోనూ బలమైన వసూళ్లు నమోదు చేసే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇక ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. వృద్ధి సినిమాస్ నిర్మించిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించారు.




## యాక్షన్‌తో అదరగొట్టిన అలియా భట్.. 'ఆల్ఫా' టీజర్ రిలీజ్

యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్‌ఫైట్లు, ఫైటింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## 'తుంబాడ్' దర్శకుడి నెక్స్ట్ లెవెల్ ప్లాన్: ఒకేసారి రెండు భారీ చిత్రాల ప్రకటన.. రిలీజ్ ఇయర్స్‌తో సహా!




'తుంబాడ్' చిత్రంతో దేశవ్యాప్తంగా సినీ ప్రియులను తనవైపు తిప్పుకున్న దర్శకుడు రాహి అనిల్ బర్వే తన తదుపరి ప్రాజెక్ట్‌లకు సంబంధించిన కీలక అప్‌డేట్ ఇచ్చారు. విలక్షణమైన కథాంశాలు, విజువల్ వండర్స్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే ఈ దర్శకుడు.. తాజాగా రెండు కొత్త సినిమాలను అధికారికంగా ప్రకటిస్తూ వాటి టైటిల్స్ మరియు విడుదల కానున్న సంవత్సరాలను వెల్లడించారు. గతంలో 'తుంబాడ్' (2018) సినిమా ద్వారా "తండ్రి, కొడుకుల దురాశ" అనే కాన్సెప్ట్‌తో పితృస్వామ్య వ్యవస్థ చక్రం ఎలా తిరుగుతుందో అద్భుతంగా చూపించిన రాహి అనిల్ బర్వే, ఇప్పుడు అంతకంటే విభిన్నమైన కథాంశాలతో ముందుకు వస్తున్నారు. ఆయన ప్రకటించిన రెండు కొత్త ప్రాజెక్ట్‌లను ఒకసారి చూసుకుంటే. దేవుళ్లు, పురుషులతో పాటు మొట్టమొదటి ధైర్యవంతురాలైన మహిళ అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో ఈ చిత్రాన్ని ప్రకటించారు. విముక్తి యొక్క ఆరంభం, స్త్రీవాదం (ఫెమినిజం) పుట్టుక నేపథ్యంతో సాగే ఈ విలక్షణ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది. పురుషుడు, స్త్రీ మరియు సృష్టి యొక్క చివరి సాక్షి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. పురాణాల్లోని ప్రసిద్ధ 'కాకభుషుండి' పక్షికి సంబంధించిన ఒక చీకటి గాథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ 2030లో విడుదల కానుంది. భారతీయ చలనచిత్ర రంగంలో సరికొత్త ప్రయోగాలకు వేదికగా నిలిచే రాహి అనిల్ బర్వే నుంచి వస్తున్న ఈ రెండు ప్రకటనలు చూస్తుంటే, ఆయన ప్రేక్షకులకు మరోసారి వెండితెరపై ఒక అద్భుతమైన కాన్సెప్ట్ ఆధారిత ప్రపంచాన్ని చూపించబోతున్నట్లు స్పష్టమవుతోంది. దాంతో ఈ ప్రాజెక్ట్‌లపై ఇండస్ట్రీలోనూ, ప్రేక్షకుల్లోనూ అప్పుడే భారీ అంచనాలు మొదలయ్యాయి. ఇవే కాకుండా రాహి అనిల్ బర్వే 'ఫ్యామిలీ మ్యాన్' దర్శకులతో కలిసి రక్తబ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నాడు. ఇందులో సమంత కథానాయికగా నటిస్తుండగా.. ఆదిత్య రాయ్ కపూర్, అలి ఫజల్, వామిఖా గబ్బీ కీలక పాత్రల్లో

## టాక్సిక్ రిలీజ్‌పై షాకింగ్ బజ్.. అక్టోబర్‌కు వాయిదా పడిన యష్ పాన్ ఇండియా మూవీ?



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' గురించి మరోసారి ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించుకున్న యష్ నుంచి వస్తున్న తదుపరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యష్ సరసన రుక్మిణి వసంత్, తారా సుతారియా నటిస్తుండగా, కీలక పాత్రల్లో హుమా ఖురేషి, కియారా అద్వానీ, నయనతార కనిపించనున్నారని సమాచారం. భారీ తారాగణం, హై బడ్జెట్ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమా మొదటి నుంచే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ చిత్రం ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, మేకర్స్ సరైన సమయాన్ని ఎంపిక చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరిస్థితులు, ఇతర పెద్ద సినిమాల విడుదలలు, పాన్ ఇండియా స్థాయిలో బిజినెస్ అవకాశాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విడుదలను వాయిదా వేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా వినిపిస్తున్న బలమైన బజ్ ప్రకారం 'టాక్సిక్' సినిమా ఈ ఏడాది అక్టోబర్ నెలకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా అక్టోబర్ తొలి వారం లేదా మూడో వారంలో విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు కన్నడ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు చిత్ర బృందం నుంచి రిలీజ్ డేట్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందనేది తెలియాల్సి ఉంది. అయితే పండుగల సీజన్‌ను టార్గెట్ చేస్తూ అక్టోబర్‌లో విడుదల చేస్తే సినిమాకు మరింత భారీ ఓపెనింగ్స్ వచ్చే అవకాశముందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక ఈ భారీ చిత్రానికి సంగీత సంచలనం రవి బస్రూర్ స్వరాలు అందిస్తున్నారు. కేజీఎఫ్ సినిమాలతో తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఆయన, టాక్సిక్‌కు కూడా ప్రత్యేకమైన సంగీతాన్ని అందిస్తున్నట్లు తెలుస్తోంది. యష్‌తో పాటు కేవీఎన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా యాక్షన్, ఎమోషన్, స్టైలిష్ విజువల్స్ కలగలిసిన విభిన్న అనుభూతిని అందించనుందని సమాచారం.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223